# కలలే ఫలించితే

సింగరాజు రామచంద్రమూర్తి



## పెద్దకథ:

మా ఆఫీసు ఒక కాలేజిలాంటిది. అందరూ ఇంచుమించు ఒకే వయస్సువారు—కొత్తగా కాలేజి వదిలినవాళ్ళు. అందువలన కాలేజీలో ఉండే వాతావరణం యావత్తూ మా ఆఫీసులోనూ ఉంటుంది. ఆటల పోటీలు, నాటకాల పోటీలు, సరిగా అటువంటి ఆటలపోటీలో మా బ్రాంచిలో నేను నెగ్గడం వలన పెద్దాఫీసులో జరిగే పోటీలో మా బ్రాంచి ప్రతినిధిగా విశాఖపట్టణం వెళ్ళమన్నారు.

అక్కడికి వెళ్ళవలసి రావడం నాకు ఆనందం కలిగించిన విషయం మాత్రం ఇదికాదు. సరోజని చూడగలుగుతున్నా నన్నది మాత్రమే!

ఇద్దరం కలసి చదువుకున్నవాళ్ళం. దగ్గర దగ్గర ఇళ్ళవాళ్ళం. నా అదృష్టం బాగుంటే అంతకన్న దగ్గర కాదగిన వాళ్ళం. ఈ మూడునెలలకాలం సరోజ లేని లోటు నాకు అనుక్షణం కనబడుతూనే ఉంది. అంతగా ఆమెను చూడటానికి మాట్లాడటానికీ అలవాటు పడిపోయాను నేను. అసలు సరోజవైపునుంచి ఆమె తలిదండ్రుల వైపు నుంచి ప్రోత్సాహమే ఉంటే ఈ పాటికి "మంత్రిత చందన తాంబూలాలు..." అంటూ అందరికీ శుభలేఖలు పంచి ఉండేవారు.


అయితే అక్కడే సరోజ ప్రవర్తన నాకు దురూహ్యంగా ఉండిపోయింది. నేనంటే పోనీ ఇష్టం లేదు అంటే అదీ లేదు. ఎంతో బాగా మాట్లాడుతుంది. సరదాగా నవ్వుతుంది. నన్ను చూడగానే ఆమె ముఖంలో కనబడే వెలుగు చాలు నాకు తృప్తి నివ్వటానికి. అసలు మా ఇద్దరి పరిచయం చూసినవారెవ్వరూ మా స్నేహం అంతవరకేనంటే నమ్మలేరు కూడా!

స్కూలు అవగానే ఇద్దరం కొంచెం వెడంగా బయులు దేరే వాళ్లం ఇంటికి. మాపేట ఊరికి కొంచెంగా దూరంగా ఉండడం నా అదృష్టం అనుకోటానికి కారణం కూడా అదే! రద్దీలేని ప్రాంతం రాగానే ఇద్దరం పక్కపక్కగా నడుచుకుంటూ కబుర్లు చెప్పుకుంటూ [illegible]

ఇంకొంచెం పైగా వాళ్ళ ఇల్లు. అందువలన ఉదయం స్కూలుకి వెళ్ళాలంటే తనొచ్చి నన్ను పిలిచే దాకా నేను ఇంట్లోనే ఉండే వాడిని. అప్పుడిద్దరం కలిసి వెళ్లే వాళ్ళం. జనంలో నడవగానే తనకి నాకు పదిగజాల దూరం ఉంచి నడిచేవాడివి. కాలేజీలో చేరాక ఆ పది గజాలల్లా ఏభయిలోకి పెరిగింది. కలిసి నడవడం కూడా పదిగజాలుగా మారింది. అంటే రోడ్డుకి ఒక పక్క తను మరో అంచున నేనూను.

నాకనిపిస్తుండేది అప్పుడు—ఆడపిల్లలు


# సిమెంటు తయారీ దేశాభివృద్ధి చేస్తాము!


ఆంధ్రప్రదేశ్‌లో ఉధృతమైన కృష్ణానదిపై 301 అడుగుల ఎత్తులో నాగార్జునసాగర్ ఆనకట్ట కట్టబడియున్నది. 22 లక్షల ఎకరముల బంజర భూమిని సాగుచేయుటకే ఈ ఆనకట్టు నిర్మాణ లక్ష్యము! ఇది నిస్సందేహముగ భారతదేశ పురోభివృద్ధియొక్క మచ్చు తునక

బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణమునకు శాశ్వతమైన స్థిరత్వముకొరకు, ప్రత్యేకంగా కె.సి.పి. & దుర్గా సిమెంటు మాత్రమే ఉపయోగింపబడినది

కె.సి.పి. & దుర్గా సిమెంటులో మీకు వలసిన గుణములు కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిబడుట, చిట్లు వారకుండుట, త్వరగ గడ్డకట్టుట, మరి చక్కని మేలురకపు చక్కదనమును కల్పింపజేయుట, మొదలగు గుణములను అత్యంత అధిక మోతాదులలో గల్గియున్నవి

అంతేకాదు ఈ కె.సి.పి. దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత దీని చేత రంగు ఏ విధమైన కల్తీ జరగకుండ కాపాడుతుంది

**కె.సి.పి. & దుర్గా సిమెంటు**

తయారుచేయువారు:

**ది ఆంధ్రాసిమెంటు కంపెనీ లిమిటెడ్,**
హెడ్ ఆఫీసు—విజయవాడ

**ది కె.సి.పి. లిమిటెడ్,**
38, మౌంటు రోడ్, మద్రాసు-2

SISTA'S.KCP-167TE.

మగపిల్లలూ శ్రతువుల్లా వ్యవహరించే మన కాలేజీల పద్ధతులు మారాలని. అసలు వాళ్ళమధ్య సాన్నిహిత్యం పెరిగితే ఆడపిల్లల నలా వింతగా చూడడం, పొరపాటున మాట్లాడితే గోడలమీదికి పేర్లు ఎక్కడం తగ్గిపోతుందని నా నమ్మకం. ఇదంతా సరోజతో నేనిదివరకులా స్వేచ్ఛగా మాట్లాడలేక పోతున్నానన్న కసి మీద వచ్చిన అభిప్రాయాలయి ఉండవచ్చును కూడా.

మా మధ్య ఈ దూరం సరోజ పెంచినదే కాని నావలన జరిగినది కాదు. ఎటూ ఆమె ఒప్పుకుంటే మావాళ్ళు కూడా నాకు ఆమెను చేసుకుందుకు సిద్ధంగా ఉన్నారని నాకు తెలుసు. కనుక ఇతరులకి భయపడవలసిన అవసరం ఏమిటని నా అభిప్రాయం. అయితే అలా అని సరోజతో నా అభిప్రాయం చెప్పే ధైర్యం నాకుండేది. కాదు దానికి ఆమె ప్రవర్తన కారణం కావచ్చును. నాచర్యల వలన ఆమెకా విషయం అర్థమయేలా మాత్రం ప్రవర్తించేవాడిని.

అందుకనే నా ఈ ప్రయాణం నాకెంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పడం. ఉన్న వూళ్ళోనే అతి మంచి ఉద్యోగం రావడాన చదువు మానిన వాడిని నేను. తీరికగా ఉండడం ఇష్టం లేక విశాఖవెళ్ళింది సరోజ ఎమ్మే చదివేందుకు. ఇద్దరికీ సంబంధించిన విషయాలు మాట్లాడుకునే వయస్సు ఇద్దరికీ వచ్చిందన్న నానమ్మకం నాది'

సరోజ హాస్టలు గది నంబరు వగయిరాలు తీసుకున్నాను వాళ్ళఇంటిలో. ట్రయిన్ దిగడం నేరుగా హాస్టలుకి బయలు దేరాను. అప్పటికి సాయంత్రం నాలుగ్గంటలయింది. అప్పుడు మా ఆఫీసుకి వెడితే కూడా జరిగే పని ఉండదు. పైగా నా ఖంగారు సరోజని కలుసుకోవాలన్నది. ఆలస్యం అయినకొద్దీ ఆమె ఎక్కడికయినా వెళ్ళే ప్రమాదం ఉండవచ్చును.

అప్పుడే యూనివర్సిటీ నుంచి బస్సులు రావడం మొదలవడం వలన హాస్టలు ప్రాంగణమంతా కళకళ లాడుతోంది. ఎక్కడ చూసినా వడిలిపోయిన ముఖాలతో ఉన్న ఆడపిల్లలు _ భుజాలమీద టవల్స్ వేసుకుని సబ్బుపెట్టెలతో తిరుగుతున్నారు.

గడుసుదానిలా కాక మామూలుగా అగపడిన ఒకమ్మాయి దగ్గరకు వెళ్ళి అడిగాను ఫలానా రూంలో సరోజ అనే అమ్మాయి కావాలని.

"వన్ మినిట్ కనుక్కుని వస్తానుండండి" అంటూనే లోపలికి వెళ్ళింది.

"ఎవరి తాలూకో?" అని పరిశీలనగా చూస్తున్న కళ్ళని లక్ష్యపెట్టకుండా అలానే నిలబడ్డాను. వెళ్ళిన అమ్మాయి మరో అమ్మాయిని వెంటబెట్టుకుని వచ్చింది. ఆ రెండవ అమ్మాయి నావంక వింతగా చూసి "సరోజకోసమా మీరొచ్చారు" అనడిగింది.

ప్రశ్న కొంచెం వింతగా తోచినా "అవునండి" అంటూనే వివరాలు చెప్పాను.

"తెలుసునండి నేను తను రూమ్మేట్సుమి" అని పక్కనున్న అమ్మాయిని చూసి మెల్లిగా ఏమిటో అంది.

"చెప్పు, భయం దేనికి" అందాఅమ్మాయి.

"అసలు ఈయనెవరు?" అంది రెండవ అమ్మాయి ఇందాకకన్న కొంచెం పెద్దగా.

ఇద్దరూ నవ్వుకున్నారు. నేను కొంచెం ఇబ్బందిగా దగ్గాను.

"మరేమీ అనుకోకండి మీరు సరోజకి బంధువా?"

"కాదండి. ఒక ఊరివాళ్ళం. మా ఇంటిదగ్గరే వాళ్ళ వాళ్ళున్నారు. నే నేదో ఆఫీసు పనిమీద వస్తే చూసి పోదామని ఇటువచ్చాను." అని నవ్వి "వాళ్ళ వాళ్ళు చూసిరమ్మంటే వచ్చినవాడిని మాత్రం కాను. నా అంతట నేను—వాలంటరీ అన్నమాట!"

వాళ్ళూ నవ్వారు. కొంచెం ధైర్యం కూడా వచ్చినట్లుంది— మొదటి అమ్మాయి అంది "చూడండి, మాకు మా వూళ్ళనుంచి నుంచి ఎవరెవరో వస్తుంటారు. వాళ్ళకి మా పెద్దవాళ్ళు చెప్పి పంపిస్తుంటారు "మా అమ్మాయిని చూసిరమ్మ"నమని. వీళ్ళు ఒకటి చూసి ఇంకోరకంగా చెబుతారు అక్కడి వాళ్ళకి. దాంతో మాకు సంజాయిషీలు అడుగుతూ ఇంటినుంచి ఉత్తరాలు రావడం మామూలు; ఇంకోరకం కూడా ఉన్నారు: బాయ్ స్టూడెంట్సు వచ్చి అడుగుతారు ఫలానావాళ్ళు లేరని తెలిసి, అప్పుడు పొరపాటున ఏమయినా చెప్పామనుకోండి. టముకు వేసేస్తారు" అని సాధకబాధకాలు వివరంగా చెప్పింది.

నేన్నవ్వేశాను. "రెండు రకాలవాడిని కాను నేను. కలిసి చదువుకున్నాము. అంతే! మరీ మీకిబ్బందయితే నే వెడతాను. ఎప్పుడొస్తుందో అయినా చెప్పండి" అన్నాను.

మళ్ళా రెండవమ్మాయి మొదటమ్మాయి వంక చూసిన నవ్వి "ఏం చెప్పగలను" అంది.

"నీ ముఖం, అసలు విషయం ఏమిటి?" అనడిగింది మొదటమ్మాయి.

గొంతుతగ్గించి "రోజారాడూ, వనజా వాళ్ళ పినతల్లికొడుకు, అతనితో షికారుకి వెళ్ళింది. ఇప్పుడేం ఖర్మ గంటయింది. సినిమాక్కూడా వెడతారేమో" అంది.

మొదటమ్మాయి నా వంక తిరిగి చూసి నవ్వి "ఎక్కడికో వెళ్ళిందిటండి. రేపిదే టైముకి రండి. మీపేరు చెబితే తను రాగానే చెపుతాము" అంది.

కాగితం మీద నా పేరు, నేను ఆఫీసు పని మీద వచ్చిన వైనం రాసి రేపు సాయంత్రం మళ్ళా అయిదు గంటలకి ఉండమని రాసి వాళ్ళ రూమ్మేటు కిచ్చాను "సరోజ కివ్వండి. తప్పకుండా వస్తానని కూడా చెప్పండి".

"అలాగేనండి" అని తీసుకున్నదా అమ్మాయి.

"థాంక్స్" చెప్పి బయట పడ్డాను. సరోజ లేకపోవడం నాకు చాలా నిరుత్సాహాన్ని కలిగించింది. రేపు ఈపాటి దాకాచూడకుండా ఉండాలి మరి! నిరీక్షణలో కొంత ఆనందం ఉండకపోదు. చూడాలనుకున్న వారిని చూసే అవకాశం తప్పకుండా ఉంటే ఆ చూడడంలోని ఆలస్యం నిజానికి అందమయినదే! సరోజ ఉన్న వూళ్ళోనే ఉన్నాను. వేనిప్పుడు. తేలికగా ఒక అయిదారురోజు లుండవలసి వసుంది. కనుక ఆమెను చూడటమన్నది తప్పక జరిగే విషయమే!

అయితే సరోజ ఎవరితోనో కలిసి వెళిందన్న విషయం విన్న తరువాత కొంత కలవర పడ్డాను. స్నేహితులన్న వారుండడం సహజం. మగ స్నేహితులు కూడా ఉండ

ఉండకూడదు? యూనివర్శిటీలో చదువు కునే పిల్ల కదా! అని సర్దుకున్నాను. అయితే నా మనస్సు పూర్తిగా సమాధానపడలేదని నాకూ తెలుసు.

హోటల్‌లో గది తీసుకుని సామానం టులో పడేసి నాతోపాటే ఆఫీసులో చేరి ఇక్కడ పనిచేస్తున్న ఇద్దరు ఉంటే వాళ్ల ఇళ్లు వెతుక్కుంటూ వెళ్లాను. వాళ్లని కలుసుకుని ఆఫీసు విషయాలు, ఇతర విష యాలు సీరియస్‌గాను, తేలికగాను చర్చించు కుంటూ నడుస్తున్నాను. హటాత్తుగా నా దృష్టి ఒక రిక్షా మీద పడినది. వీధిదీపాల గుడ్డివెలుతురులో ముందు పోల్చుకోలేక పోయానుగాని నా పక్కనుంచి రిక్షా వెడు తున్నప్పుడు లోపలనున్నది సరోజ అన్న విష యం స్పష్టమయింది.

అప్పుడనిపించింది పక్కనున్నదెవరో చూడలేదని!

"ఏమిటి గురూ, ఉండుండి బిగిశావు. రిక్షాలో అమ్మడేమయినా మన తాలూకా— విషయం ఏమయినా ఉందా?" అనడిగాడు పాపారావు.

నేను మాట్లాడకుండా అతనివంక చూశాను— నా మనస్సంతా ఆ రిక్షా మీదనే ఉంది.

"విషయం ఏమయినా ఉంటే అది ట్రాజి డీనే! పక్కన హీరోఉన్నాడు మరి రిక్షాలో" అన్నాడు నవ్వుతూ ప్రభాకర్.

తేరుకుని "చూశావా లోపల ఉన్న మని షిని. ఎలా ఉన్నాడు?" అనడిగాను.

ఇద్దరూ నవ్వారు. "ఇక్కడిది మామూలు గురూ, మనం ఇక్కడికొచ్చి మనూరు అమ్మాయిల్ని ముఖ్యంగా మన క్కావలసిన అమ్మాయిల్ని చూడకూడదు. మనస్సు పాడయి పోతుంది. అందరూ అలాంటివాళ్ళు కాదనుకో. కొందరు మాత్రమే. ఆ కొంద రిని మన ఊరు వచ్చినప్పుడు చూస్తే మనకే శాంతి. లేకపోతే కూడే కూడే కాపరాలు కూలిపోగలవు— ఏరా ప్రభా?" అన్నాడు పాపారావు.

ఇద్దరూ మళ్లీ నవ్వారు. నాకు ఏసుగే సింది "చూశారా లేదా అతన్ని అని నేనడి గితే అంత వ్యాఖ్యానం చేస్తారేమిటి?..... మా వూరి అమ్మాయి—అంతకిమించి ఏమీ లేదు" అన్నాను.

"సారి గురూ, జోక్కొంచెం అతిగా లాగాం. కుర్రాడు మంచి దర్జాగాఉన్నాడు. ఆ అమ్మాయి అతనిమీదికి, అతనా అమ్మాయి మీదికి పడిపోయి మాట్లాడుకుంటున్నారు. చాలా?"

నాక్కూడా వాళ్లిద్దరూ బాగా చనువుగా ఉన్నట్టే అనిపించింది . . .!

నాతో ఉన్నవాళ్లని హోమ్ సెకండు షోకి లాక్కెళ్లాను — వాళ్లకీ నేనే భరించాను. వాళ్లని వాళ్ల ఇళ్ల దగ్గర దింపి నాకు నిద్ర ముంచుకొచ్చేదాకా తిరిగి రూముకి చేరాను!

మర్నాడు సాయంత్రం ఆఫీసులో పని పూర్తయేసరికి అయిదున్నర అయింది. అప్పటిక్కూడా వాళ్లని తొందర పెడితేనే తెమల గలిగాను! హడావుడిగా రిక్షా మీద సరోజకోసం బయలుదేరాను. ఆలస్యం అయినా తప్పకుండా ఉంటుందన్న నమ్మ కంతో వెళ్లిన నేను ఆమె లేదని తెలుసు కుని తెల్లపోయాను.

"అయిదాటాక ఒక పావుగంట చూసిం దండి మీ కోసం. ఏదో పనుందిట, "సారీ" అని చెప్పమంది" అని చెప్పింది ఆమె రూమ్మేటు.

నాకు కోపం వచ్చింది. ఎంతో దూరం నుంచి వచ్చినవాడిని. కలిసి తనతో చదువు కున్నవాడిని. పని కట్టుకుని కలుసుకునేం దుకు వస్తే ఇదా తను చేసే పని! . . "నిన్న రాత్రి అతనెవరితోనో కలిసి తిరుగు తోంది రిక్షాలో. ఈ రోజూ ఆయనో నేనా తొందరపని మీద వెళ్లింది?" అనడిగాను కసిగా.


నవ్విందా అమ్మాయి. "తెలియదండి" అంది నవ్వుతూనే.

నేనూ నవ్వు తెచ్చుకుని "మీరు దాని ఏం ప్రయోజనం లెండి. కాసేపు ఏదయినా రోడ్డుమీద నిలబడితే వాళ్ళు కనబడక మానరు!" అన్నాను.

ఆ అమ్మాయి నవ్వుతూనే "ఇంకేం ప్రయత్నించండి, గుడ్‌లక్!" అంది.

అంతలోనే నిన్న నేను మాట్లాడిన అమ్మాయి వచ్చిందటుకేసి. "మీరు మళ్లీ వచ్చారా! తను వెళ్లిపోయిందిగా మామూలు ప్రకారం. ఎప్పుడో నాలుగ్గంటలకే వచ్చా డుగా" . . . మధ్యలోనే ఆపేసింది.

సరోజ రూమ్మేటు ఆ అమ్మాయిని గిల్లడం కూడా అగపడింది నాకు. "గిల్ల కండి పాపం!" అన్నాను. ముగ్గురం నవ్వేశాం



"అవ్నా థాంక్సండి, వస్తాను" అన్నాను.

"మళ్లీ ఎప్పుడొస్తారని చెప్పమంటారు?"

"అక్కర్లేదు లెండి. చెప్పివెడితే ఏం ప్రయోజనం కలిగింది కనుక?"

"అయితే మీరు వూరు వెళ్లిపోతున్నారా?"

"నో, నో. రేపు, ఎల్లుండి పిక్నిక్ ఏర్పాటు చేశారు మా వాళ్లు. మొత్తాని కింకా నాలుగు రోజులుంటాను. ఎప్పుడొప్పుడు వచ్చి కలుసుకుంటానన్నానని చెప్పండి."

"సర్ప్రయిజ్ చెకింగన్నమాట!"

"ఆ భయం అక్కరలేదు లెండి. చెక్ చేసేందుకు నే నెవరినిట! జస్ట్ ఎ ఫ్రెండ్ .. గుడ్‌నైట్."

నేనన్న నా ఆఖరిమాటలు నా చెవుల్లోనే ప్రతిధ్వనిస్తున్నాయి. సరోజ ఇంతగా మారిపోతుందని నేనూహించలేదు. ఇంతగా డీసప్పాయింటవుతానని కలలో కూడా అనుకోలేదు.

తరువాత మూడు రోజులపాటు సింహాచలం, అరకు వగయిరా చూడవలసిన, చూడదగిన ప్రదేశాలు చూడడంలో గడిచి

# కలలే ఫలించిన

పోయింది. తీరిక చిక్కినా కూడా హాస్టలుకేసి వెళ్ల బుద్ధి కాలేదు. చివరికి రాత్రికి వెళ్లిపోతాననగా బయలు దేరాను. ఇంటికి వెళ్లిన తరువాత వాళ్లవాళ్లు అడుగుతారు. చూడకుండా చూశానని చెప్పలేను కదా! పైగా ఎంతగా కాదనుకున్నా నాకూ తెలుసు. నా మనస్సామెను చూడాలని ఎంతగా తహతహలాడుతున్నదీను.

వాళ్ల హాస్టలుకి వెళ్లాను. నా మామూలు ప్రకారం మళ్లా ఆ ఇద్దరమ్మాయిలూ అగపడ్డారు— ఈసారి గేటు దగ్గరే! ఎక్కడికో వెడుతున్నట్లున్నారు. వాళ్లే 'విష్' చేశారు. విష్‌చేసి ఒకరినొకరు చూసుకుని నవ్వుకున్నారు. నేనూ నవ్వేశాను.

"మామూలు మనిషీ, మామూలు నమూధానమేనా?" అన్నాను.

"అదేనండి నవ్వొస్తోంది మాక్కూడా! ఈ నాలుగు రోజులూ మీ దర్శనాలు లేవేం?" అనడిగింది సరోజ రూమ్మేటు.

చనువుగా అన్న ఆమె మాటకి నవ్వొచ్చింది "వచ్చిఉంటే కనబడేదా?"

"మేమయినా కనబడే వాళ్లంగా!"

ఇద్దరూ నవ్వారు.

"మరి నేను మా ఊరు వెడుతున్నానండీ. కనీసం మీ రయినా సరదాగా మాట్లాడినందుకు థాంక్స్!"

"దాని దేముందండి. అసలు సరోజ కూడా మొదట్లో బాగానే ఉండేదండీ— ఈ మధ్యనే కొంచెం . ."

"దట్సాల్ రైట్. అది సహజం కూడా! కొత్త వూరు కొత్త పరిచయాలు. నాచురల్!"

"అవుననుకోండి. మా హాస్టల్లోనే ఉండే ఒకమ్మాయికి బంధువతను. మరి తన ఉద్దేశ్యం తెలియదు గానండి ఇద్దరూ చాలా క్లోజ్‌గా ఉంటున్నారు."

నేన్నవ్వుతూ "నా కస్సీ చెప్పేస్తున్నారండోయ్" అన్నాను.

"ఇన్నిసార్లు మీరు తిరిగినందుకు ప్రతిఫల మన్నమాట. మీ మనస్సులో ఉంచుకోండి— వాళ్లిద్దరి మధ్య స్నేహం మరోక రూపంలోకి వెడుతుంది త్వరలోనే" అంది సరోజ రూమ్మేటు.

"ఐసీ" అన్నాను ఏమనాలో తెలియక. మొత్తానికి వీళ్లిద్దరూ సంపాదించుకునే నా కీవన్నీ చెబుతున్నారనిపించింది.

"తను, అతను వేరే కులాల వాళ్లు కూడా" అని నవ్వి, "కులాలెందుకులెండి— తను శాకాహారి, అతను మాంసాహారి." అంది మళ్లీ.

"నా కివన్నీ చెబుతున్నారు. వాళ్ళ వాళ్ళకి చెప్పమనా, చెప్పద్దనా?"

వాళ్లు ఒకరినొకరు చూసుకున్నారు.


"అది మీకే వదిలేస్తున్నాము. వాళ్ళు తిరిగే తిరుగుడు మాత్రం మాకూ వింతగానే ఉంది. మేమింతమందిమి లేమూ ఆడపిల్లలం?"

"అయితే నాకు చెప్పి మీ బాధ్యత తగ్గించుకుంటున్నారు. మరి నే నేం చేయాలి?"

"చెప్పాంగా, మీకే వదిలేస్తున్నాం తను కూడా చెప్పిందిలెండి, వాళ్ళ కుటుంబానికి మీరు బాగా క్లోజ్ గా ఉంటారని".

"ఆమాత్రం గుర్తించినందుకు థాంక్స్ చెప్పానని చెప్పండి. మరి నే వస్తాను, శలవు" అని చెప్పి వచ్చేశాను.

(ముగింపు వచ్చేవారం)



# పెద్దకథ:

(గత సంచిక తరువాయి)

# కలలే ఫలించిన

సింగరాజు రామచంద్రమూర్తి



మా ఊరు చేరాక రెండు రోజులపాటు ఏటూ నిర్ణయించుకోలేక సరోజ వాళ్ల ఇంటికి వెళ్లలేదు నేను. చివరికి చూచాయగా హెచ్చరించడం మంచిదనిపించింది. ఆమె ప్రవర్తన నచ్చకపోవడం అటుంచి పెళ్ళిళ్ల గురించి నాకూ కొన్ని అభిప్రాయాలేర్పడుతున్నాప్పయటికే! అందులో మొదటిది ముఖ్యమయినది— ఎన్ని ఆదర్శాలు మాట్లాడినా ఇలాంటి వివాహాలు సుఖప్రదం కావన్నది!

అందుకే ఒకరోజు వాళ్ల ఇంటికి వెళ్లాను. సరోజ నాన్నగారు వరండాలోనే కూర్చుని ఉన్నారు. "నమస్కారమండి". అంటూ వెళ్లి కుర్చీలో కూర్చున్నాను.

ఆయన ఏమీ మాట్లాడకుండా నావంక చూస్తుండిపోయాడు. అది నాకు చిత్రంగా అనిపించింది. "క్రితం వారం విశాఖపట్నం వెళ్లివచ్చానండి" అన్నాను.

"అవును తెలుసు!" అన్నారాయన.

"సరోజను కలుసుకునేందుకు ప్రయత్నించాను."

"అదీ తెలుసు".

నేను నీరయిపోయాను— ఆయన ధోరణికి! అయినా ధైర్యంగా "మూడు సార్లు హాస్టలుకి వెళ్లినా కలవలేక పోయాను" అన్నాను.

"ఐసీ!"

కాసేపు తటపటాయించాను. తరువాతి విషయం ఎలా చెప్పడమా అని "ఎవరో స్నేహితు డొకతనున్నాడు— అతనితో కలిసి తిరుగుతోందిట" అన్నాను మెల్లిగా.

"అలాగా" అన్నారాయన ఏమీ పట్టనట్లుగా.

నాకు విసుగేసింది. వాళ్ల క్షేమంకోరి నేను చెబుతుంటే అలా మాట్లాడటం నచ్చలేదు నాకు. చివరి ప్రయత్నంగా "నేను ముందుగా చెప్పి మరీ వెళ్లినా కలవలేదు నాకు సరోజ" అన్నాను.

"ఎమ్మేచదువుతున్న పిల్ల, పనులుండవూ దానికి?" అన్నారాయన.

లేచి నిలబడ్డాను. "మరి వస్తానండి" అని వచ్చేశాను. గేటుదాటి చాలాదూరం వచ్చేశాక గాని గుర్తు రాలేదు. నా కళ్లజోడు వాళ్లింట్లో వదిలి వచ్చేశానని. తిరిగి వెళ్లాను. వరండాలోకి ఎక్కుతుంటే లోపలి నుంచి మాటలు వినబడుతున్నాయి, సరోజ నాన్నగారివి. "నాలుగు రోజు లయిందిలే ఉత్తరం వచ్చి. నీకు చెప్పలేదు. ఎంతయినా ఎమ్మే చదువుతున్న పిల్లకదా వీడి వేధవ్వేషాలకి పడుతుందా? పేగు లెక్కెట్టేసింది వీడిని."

"ఇంతకీ ఏమని రాసిందేమిటండి, అది చెప్పరేం ఖర్మ" అంది సరోజ వాళ్ల అమ్మ.

"ఇలా వచ్చాడు ఫలానావాడు. ఇది వరకటి చనువుతోటి నా దగ్గర అనవసరంగా హద్దుమీరి మాటాడడం మొదలెట్టాడు. వెంటనే చెప్పేశాను. "ఎంతవరకుండాలో అంతవరకే ఉండు మిస్టర్, మర్యాద దక్కదు లేకపోతే" అని. కోపం వచ్చి లేచి వెళ్లిపోయాడు. ఆ కసికొద్దీ లేనిపోనివన్నీ నా మీద చెబుతాడు మీకు అతన్ని చిన్నతనం నుంచి ఎరుగున్నదాన్ని

లేదు. నా సంగతి మీాకు తెలుసును. కనుక పరవాలేదనుకోండి. అయినా ఎందుకయినా మంచిదని రాస్తున్నాని ఉత్తరం. అతన్ని మాత్రం నిలదీసి అడక్కండి బాపుండదు. ఊరంతా యాగీ చేసినా చేయగల రిటు పంటివాళ్ళు. మనస్సులో పెట్టుకోండి" అని రాసింది.

ఆసలేం జరుగు తుందో చూద్దామనే నీకు చెప్పకుండా వూరుకున్నాను. సరిగ్గా అది రాసినట్లే వచ్చాడీ రోజు. ఎవరితోనో తిరుగుతోందని చెప్పాడు" అని నవ్వాడాయన.

"నిజమేమో, అసలతను చెప్పేదేమిటో పూర్తిగా వినకుండా ఆపించేశారు. వింటే పోయినదేముంది?"

"నాన్సెన్స్. ప్రోత్సహించకూడదటువంటి వాళ్ళని."

నాకు తల తిరిగిపోయింది. ఎంత తెలివి గలది సరోజ. తన గురించి నేను చెప్పచ్చు నన్న అనుమానంతో ముందు జాగ్రత్త తీసుకుంది. లోపలికి వెళ్ళి ముసలాయన్ని దులిపేద్దామనుకున్నాను. ఒక్క క్షణం అసహ్యం వేసింది. మాట్లాడకుండా తిరి గొచ్చేశాను కళ్ళజోడు తీసుకుని.

ఆ తరువాత రోజుల్లో నా జీవితం లోనూ, నా ఆలోచనలలోనూ చాలా మార్పులొచ్చాయి. ఆ వూరునుంచి బదిలీ కావడంవలన సరోజవాళ్ళ కుటుంబంతో కల సంబంధం పూర్తిగా తెగిపోయింది.

ఒక వయస్సొచ్చాక మనిషిలో పరిణితి వొచ్చి ఉద్రేకాలు తగ్గి చేయబోయే పనులకి మంచి చెడులు బేరీజు వేసుకుని మరీ చేసే శక్తి పెరుగుతుంది. చదువు తాలూకు పరుగుపందెం అయిపోయి ఉద్యోగంలో చేరిన వాడిని కనుక తీరిక, ఆలోచనలకి అవకాశం కలిగాయి.

అప్పుడు నా కనిపించడం మొదలెట్టింది. సరోజ నా పట్ల అలా ప్రవర్తించడమే నాకు మంచి చేసిందని. ఎందుకంటే తనకీ నాకు వయస్సులో తేడా లేదు. భర్త అన్నవాడిని దేముడిలాగా కొలవాలని నేనెప్పుడూ అనను. అయితే అన్నివిధాలా ఆడది ఆధారపడ తగిన వ్యక్తిగా, కుటుంబ పెద్దగా అతనున్నప్పుడే సంసారం బాగా సాగు తుంది.

అదే వూళ్ళో, వాళ్ళ ఇంటికి అంత

# కలలే ఫలించిన

దగ్గరగానూ ఉండి ఉంటే, నా స్థితి ఎలా ఉండేదో తెలియదుగాని మార్పు రావడం నా అదృష్టం. ఆ వూరిలో 'నాది' అనుకో తగిన నిధి నిక్షేపాలు ఏవీ లేకపోవడంవలన మొత్తం అమ్మ, నాన్నగార్లతో సహా మకాం మార్చివేశాను. ఆఫీసులో పరీక్షలకి కట్టడంతో కొంతకాలంపాటు జీవితం కళ్ళు తిరిగేంతటి వేగంగా గడిచింది. అదుగో సరిగ్గా ఆ కాలంలోనే విన్నాను సరోజ పెళ్ళి ఆమె వెంట తిరిగిన అతనితోనే జరిగిందని! దానికి ఆమె తలితండ్రులు చాలా అభ్యంతరం పెట్టారనీ, అయితే వాళ్ళనందరినీ కాదని చేసుకుందనీను!

శరవేగంతో పోయే నా జీవితంలో రోడ్డు ప్రక్కన జరిగే సంఘటనలాంటిదే అయింది సరోజ పెళ్ళి. దాన్ని గురించి పట్టించుకుని విచారపడేంత తీరికా, ఓపికా రెండూ లేకపోయాయి నాకు.

పరీక్షలు పాసవడంతో నా జీతం బాగా పెరిగింది. అప్పుడు నా చుట్టూ ఉన్న ప్రపంచం నా కళ్ళకి ఒక రంగులస్వప్నంలా అగపడ సాగింది. ఆ స్వప్నాన్ని కాగితం మీద పెట్టేసరికి నాకు తెలియకుండానే నేను రచయితగా పలుగురికీ తెలిసి పోయాను. నేను రాసిన వాటిని మెచ్చు కుంటూ నాకు దగ్గరయిన వాళ్ళున్నారు. అలా దగ్గరయిన వాళ్ళలో మరీ ముఖ్యుడు రాజేంద్ర. అతనికన్న దగ్గరగా, నా హృద యానికి దగ్గరగా వచ్చేసింది అతని చెల్లెలు నర్మద!

రాజేంద్ర చాలా ఖరీదయిన మనిషి కావడం వల్ల ఇబ్బంది పెట్టే మాట వాస్తవమే కాని అతను స్నేహంలో ఆ తేడా నాకు గుర్తు రానియ్యడు.

నర్మదని చూడలేని రోజు నాకు చంద్రుడులేని రాత్రివంటిది. నా కథ ఏదయినా పడితే ముందు నర్మద నోటి వెంట దాని బాగోగులు వినాలిసిందే. అది నర్మద ఆజ్ఞ. నాకు అతి ఇష్టమయిన కార్యక్రమం.

ఆఫీసుకి శలవు కావడాన భోజనం అవగానే రాజేంద్ర ఇంటికి వెళ్ళాను. ఆరోజు ఉదయం నా కథ పడిన పత్రిక రావడాన నర్మద అప్పటికే చదివేసి ఉంటుందని తెలుసు, ఆమె దాన్ని తీవ్రంగా విమర్శి స్తుందనీ తెలుసునాకు. అలాగే జరిగింది కూడా.

"ప్రేమించుకుని చేసుకున్న పెళ్ళిళ్ళు విఫలమవుతాయనా మీా అభిప్రాయం?" అనడిగింది నర్మద.

రాజేంద్ర నావంక కుతూహలంతో చూస్తున్నాడు.

"'ప్రేమ వివాహాలు' అని కాదు నా ఉద్దేశ్యం. మనం ఎంతగా ఒద్దనుకున్నా మిగిలేవి రెండు రకాలు మనుష్యులలో— శాకాహారం తినేవాళ్ళు, మిగిలిన వాళ్ళు. వాళ్ళ మధ్యన వివాహాలు దెబ్బతినే అవ కాశం ఎక్కువ. సాధారణంగా పెద్దవాళ్ళ ఇష్టానికి వ్యతిరేకంగా చేసుకుంటారా పెళ్ళి. సంసారంలోని మొదటి 'తీపి రోజులు' అయిపోయాక అందరికీ ఎంతగా దూర మయ్యామో గుర్తు కొస్తుంటుంది. ముఖ్యంగా మగవాడికి. "ఈ అమ్మాయి కోసమా నా వాళ్ళకి నేనింత దూరమ యింది" అన్న ప్రశ్న కలిగి ఆశ్చర్య పోతుంటాడు.

"ఆశ్చర్యం ఎందుకో?" అడిగింది నర్మద.

"అప్పటికా అమ్మాయి అతనికి అతి సాధారణమయిన ఆడదానిగా అగపడటం మొదలవుతుంది కనుక. మొదటి గ్లాని రంగా పోతుంది. అక్కడినుంచి చిన్న చిన్న పోట్లాటలు, పెద్ద పెద్ద దెబ్బలాటలు, విడుపులు, విరక్తులు కొన్ని చోట్ల ఆత్మ హత్యలు!"

నర్మద నవ్వేసింది "ఎంతయినా రాసిన దానిలోని తప్పుని కప్పిపుచ్చుకోవడంలో నేర్పు లేకపోతే ఈ కథెందుకు రాస్తారు లెండి".

ఆమె వంకే చూస్తుండిపోయాను. నర్మద నవ్వితే చాలా అందంగా ఉంటుంది.

"అంత దారుణమా చెప్పండి. చదువు కునే రోజుల్లో ప్రేమించింది. అప్పుడు చిన్న తనంలో తనతో చదువుకున్న అతను వస్తే అతనితో మాట్లాడకుండా పంపిం చేసింది. అతను మళ్ళీ ఇంట్లో తనవారితో నిజం చెప్పేస్తాడన్న భయంతో అతన్ని గురించి లేనిపోనివి తనవాళ్ళకి ఉత్తరం

రాసింది.

తరువాత ఆ ప్రేమించినవాడిని చేసుకుంది. అంతవరకు బాగానే ఉంది. అక్కడ నుంచి ఆ అమ్మాయి భర్త రాక్షసుడయి పోయి తన ఇబ్బందుల కన్నిటికీ ఈ అమ్మాయే కారణం అయినట్లు అంత దారుణంగా తిట్టడం, కొట్టడం, ఈవిడ ఏడవటం అసందర్భంగా లేదూ?" అడిగింది నర్మద.

"చెప్పాగా నా అభిప్రాయాలవి. నేను నమ్మిన సిద్ధాంతమది"!

"విసిగిపోయి చివరికి భర్తని వదిలేసి వెళ్ళిపోవడమా. ఆమె దేవత అనుకున్న భర్త బాధపడకపోగా . . . దారుణం అండి విశ్వంగారూ!"

"నిజం ఎప్పుడూ దారుణంగానే ఉంటుంది నర్మదా!"

"ఆత్మహత్య చేయించక పోయారూ—మీ చేతిలోని పనేగా!"

"తప్పు. పిరికితనం ప్రోత్సహించ కూడదు రాసేదానిలో!"

"వదలటం పిరికి తనం కాదా?"

"కాదు. హీరోయిన్ భర్తని వదిలి వెళ్ళిపోయిందని రాశానేగాని ఏమయిందో రాయలేదుగా! చదువుకున్న పిల్ల— ఉద్యోగం చేసుకుంటూ సుఖంగా బ్రతకవచ్చును!"

అంతవరకు మా ఇద్దర్నీ చూస్తున్న రాజేంద్ర "అసలు ప్రేమ విషయంగురించి మీ అభిప్రాయం ఏమిటి గురువుగారూ?" అనడిగాడు.

నాకు తెలుసు తన బాధ్యత తెలిసే అతనా ప్రశ్న అడిగాడని. నర్మదకి నా మీదగల ఇష్టం అతనికి తెలియనిది కాదు.

"ఒక్క రోజు పరిచయాన్ని ప్రేమగా మార్చుకుంటే అది ఆకర్షణ అంటాను నేను. ఇంకొంచెం మొరటుగా చెప్పాలంటే కోరికకి ప్రేమ అన్న రంగు కొట్టడం తప్పంటాను. అలాకాక పరిచయం స్నేహంగానూ, ప్రేమగానూ మారటానికి కొంత కాలం తీసుకుంటే అప్పుడు అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది ఇద్దరికీను. ముఖ్యం అయినది వాళ్ళ మధ్యన ఏటువంటి అడ్డుగోడలూ ఉండకూడదు. అంటే పెద్దవాళ్ళు వద్దని చెప్పవలసిన పరిస్థితు లుండరాదు వాళ్ల మధ్య అని నా ఉద్దేశ్యం."

తేలిగ్గా నిట్టూర్చాడు రాజేంద్ర.

నాకూ, రాజేంద్రవాళ్లకి దూరపు బంధుత్వం ఉంది.

నర్మద తలవంచుకుని నవ్వుకుంది.

మర్నాడు ఆఫీసులో పని చేసుకుంటుంటే ఎవరో వచ్చి చెప్పారు, "మీ 'సెర్లిన్ బాబు'' వచ్చాడని. అంటే రాజేంద్రన్నమాట!

బయటకు రాగానే అన్నాడు, "కాసె క్కండి గురువుగారూ, పనుంది" అని.

టైము చూసుకున్నాను. "ఇంకా గంట ఉంది. అసలే మా ఆఫీసర్ కొత్తగా వచ్చిన వాడు" అన్నాను నవ్వుతూ.

"ఎవడూ శేషగిరిగాడేనా? వాడికి నేనెటువంటి స్నేహితుడినో తెలిసి కూడా ఇంకా ఖంగారు పడతారేమిటి గురువుగారూ! రెండు రోజులపాటు మీ వాడు ఆఫీసుకు రాడని కబురు చెప్పిరానా? గోలీలు ఆడే కాలంనుంచి వాడూ నేనూ క్లాసు మేట్సుమండి బాబూ!" అని ప్యూన్ని కేకేసి "మీ ఆఫీసరుగారితో చెప్పు రాజేంద్ర గారు వచ్చి విశ్వంగారిని తీసుకుపోయారు" అని. "ఏం గురువుగారూ, చాలా—కాసె క్కనండి మరి" అన్నాడు.

"ఎక్కడికో?"

"మీ కెందుకది. ముందు కాసె క్కండి."

దారిలో ఇద్దరం మాట్లాడుకోలేదు. సిగరెట్టు వెలిగించుకుని కూర్చున్నాను. నేరుగా తీసుకెళ్ళి ఒక బంగళా ముందు ఆపాడు రాజేంద్ర.

దిగి అతని వెంట లోపలికి వెళ్ళాను. రెండు ప్రక్కలా క్రోటన్స్, లోపలగా రకరకాల పువ్వులు విరగబూసిన తోట, ఆ తోటలో మధ్యగా రెండు సిమెంటు బల్లలు, వాటికి దగ్గరగా ఫౌంటెన్ లోంచి నీరు చిమ్ముతూ— చిన్నసైజు బృందావన్ గార్డెన్సులా ఉంది.

"అదృష్టవంతులు" అనుకున్నాను. డబ్బున్న మనుష్యుల్ని చూస్తే నా కెప్పుడూ గౌరవం కలుగుతుంది— ఎంత పుణ్యం చేశారోనని!

కాలింగ్ బజర్ నొక్కి కర్టెన్ తొలగించుకుని లోపలికి వెళ్ళాడు రాజేంద్ర. లోపలికి వెళ్ళిన నాకు ఖరీదయిన హోటలు బాలూకు గదిలాంటి అలంకరణ అగపడింది. విశాలమయిన హాలు, మధ్యన సోఫాలు, వాటికి మధ్యన టీపాయ్, దాని పైన మధ్యగా అందమయిన పూలగుత్తి— "బ్యూటిఫుల్" అనుకున్నాను.

## సోనార్ బాంగ్లా

చిట్టి చిట్టి బాబు లారా!
చిన్నారి పాప లారా!
బంగారూ బాంగ్లా దేశ్
గ్లోబులోన చూడ రండి!

బంగాళా ఖాత మదిగో
బంగాళా దేశ మిదిగో
మనదేశం సరిహద్దున
మన నేస్తం అవతరించె!

అదిగదిగో పద్మానది
ఇదిగిదిగో గంగానది
వీరుల రక్తమ్ముతోడ
పావనమగు జలము లొస్స.

ఏనాడూ సుఖ మెరుగని
ఏడుకోట్ల జనులు వారు
ఎంతటి శక్తుల నైనా
ఎదిరించెడి ఘనులు వారు

మానవతే వారి ఆస్తి
మత మూఢత్వమ్ము నాస్తి

మన నీతిన సిద్ధాంతమె
సమ సమాజ నిర్మాణమె
ప్రజాస్వామ్య పోషణిజమె
ధ్యేయమ్ముగ ఉంచు కొనిరి

మన జాతికి పిత ఎవ్వరు?
బాపూజీ గద అక్కో
బాంగ్లాపిత తెలుసా మరి?
బంగబంధు షేక్ ముజీబు

తలవంచని వీరుడతడు
తిరుగు లేని నేత అతడు
పాక్ సాయి చెరసాలలో
పరితపించె నది వెలుగై

ఈ నూతన సంవత్సరమున
మన ప్రభువు కరుణ వలన
బంధము విడి బాంగ్లాదేశ్
జై సోనార్ బాంగ్లాదేశ్

—ఎమ్. ఆర్. నాయుడులు

"కూర్చోండి" అని లోపలికి వెళ్ళాడు రాజేంద్ర.

గోడకి చక్కని పెయింటింగ్స్— ఆ వాతావరణం చూస్తుంటే ఏదో స్వప్న లోకంలో ఉన్నట్లు నిపించింది. రెండు గదుల్లు, ఒక వంట ఇల్లు ఉండే అద్దె కొంప లకి అలవాటు పడిన మధ్యతరగతి మనిషిని, నేను!

"వీరు మిమ్మల్నెరుగునట— తీసుకు రమ్మంటే వచ్చాం మనం" అన్నాడు రాజేంద్ర మళ్ళీ లోపలికి వస్తూ.

అతని వెనక లోపలికి వచ్చిన మనిషిని చూసి ఆశ్చర్యపడ్డాను.

సరోజ!

లేచి నిలబడ్డాను— ఆమెకి ప్రతి నమస్కారం చేస్తూ. మనిషి బాగా మారింది. పెద్దతనం కొట్టొచ్చినట్లు అగపడుతోంది ముఖంలో. సన్నబడింది.

"చాలా కాలమయింది కలుసుకుని" అంది.

"అవును" అన్నాను.

"కులాసానా? పెళ్లి కాలేదుట— రాజేంద్ర చెప్పేరు!"

మాట్లాడలేదు నేను.

"కథలు రాస్తున్నావుట!"

అర్థమయి పోయిందినాకు ఎందుకు ఇలా పిలిపించిందీను. నేను రాసిన కథ ఈమె గురించిందే! అయితే సుఖాంతం మాత్రం కాదు.

"మా వారు చెప్పేరు, "మా ఆఫీసులో కథలు రాసే ఆయన నా కింద పని చేస్తున్నారు, పేరు విశ్వం" అని. నువ్వనుకో లేదు.".

నా కర్థం కాలేదామె మాటలు. రాజేంద్ర నా పరిస్థితి గ్రహించి నవ్వుతూ "శేషగిరి ఇల్లు ఇది. ఈవిడ మిసెస్ శేషగిరి!" అన్నాడు.

నవ్వింది సరోజ. గర్వంగా నవ్వుతున్న ట్లనిపించింది అప్పుడు నా కంటికి. ఇందా కటి ఆమె మాటలో "నా కింద పని చేస్తున్నారు" అన్నమాట కూడా గుర్తుకొ వచ్చింది.

"మీ కారెందుకు...? మా కారు లోనే తీసుకు రాకపోయారా కవిగార్ని" అంది రాజేంద్రతో.

దెబ్బ తిన్నాను. తను ఖరీదయిన మనిషి నని చెబుతోంది.

అంతలో మనిషి సీరియస్ అయి పోయింది. నా వంక చూస్తూ "నువ్వు అన్నిటా చెడునే చూస్తావు. పరాజయాన్నే ఆలోచిస్తావు. చేతనవును కనుక అదే రాస్తావు— ప్రేమ వివాహాలు దెబ్బతింటా యంటూ. నీకు అనుభవం తక్కువ. ఆవేశం ఎక్కువ. ఇప్పుడు చూశావుగా నా జీవితాన్ని. టాక్సీ ఎక్కగలవుగాని కారు కొనగలవా నువ్వు? గదిలో కూర్చుని కసితో వూహించి రాసినట్లే ఉండదు జీవితం" అంది ఆవేశంగా అంతలోనే సర్దుకుని "సారీ, దురుసుగా మాట్లా డాను. నీ కథలో నా జీవితం అంతా పాడయి పోయినట్లు రాస్తే కోపం వచ్చి ఇరిటేట్ అయిపోయాను... మా పిల్లల్ని చూస్తావా? ఇద్దరు— ఆడపిల్లలు" అని, "రేఖా, పద్మా" అని పిలిచింది.

ఇద్దరు ముచ్చటయిన పిల్లలు ఫ్రాకు లతో, బాబ్డు హెయిర్‌లతో— ఆర్టో గ్రాఫ్‌కి అడ్వర్టయిజుమెంట్స్‌లా వచ్చారు— "వాట్ మమ్మీ!" అంటూ.

"ఇద్దరూ కాన్వెంట్సులో చదువు తున్నారు" అని వాళ్ళవంక తిరిగి "అంకుల్" అంది నన్ను చూపించి.

"గుడ్ మార్నింగ్ అంకుల్" అన్నా రిద్దరూ ఒక్కసారి.

నాకు ముచ్చటేసింది. "అదృష్టవం తులు మీరు" అన్నాను నవ్వుతూ.

గిరుక్కున వెనక్కి తిరిగి, "కాఫీ పంపిస్తాను" అంటూనే లోపలికి వెళ్ళి పోయింది సరోజ.

బిస్కట్లు తిని కాఫీ తాగాక రాజేంద్ర అన్నాడు, "ఇక పదండి గురువుగారూ" అని.

"అదేమిటి, సరోజ— ఐ మీన్ ఆవిడతో చెప్పి వెళదాం" అన్నాను.

"ఆవిడేదో పనిలో ఉండి ఉంటుంది లెండి. మీరు సన్నీతోజు పిక్చరుకి తీసుకు వెళ్లాలి— కథ పడిందిగా మీది!"


"అందులో కొత్తేముంది లెండి."

"పోనీ, నేను తీసుకు వెడతాను లేవండి" అని బయటికి నడిచాడు

అతన్ని అనుసరించక తప్పింది కాదు.



**పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.**





ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్లలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి, అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్ 'ఆస్ప్రో'ను—
నొప్పి • తలనొప్పి • ఫ్లూ • ఒళ్లునొప్పులు • జలుబు • కీళ్లనొప్పులు • గొంతునొప్పి • వంటినొప్పులకి వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహానుసరించి వేసికొనవలెను.





**నెమ్మదిగా నివారించును**

బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.




**శీఘ్రముగా నివారించును**

బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధామూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



**నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్ చేయబడినది.**

నికోలస్ ® తయారు

A.G.49 (5) TL


## కలలే ఫలించిన

కారులో నా కొక సిగరెట్టిచ్చి దాన్ని అంటిస్తూ, "మిమ్మల్ని ఇబ్బందిలో పెట్టినట్లున్నాను. ఆవిడ కోరిక— చెప్పకుండా తీసుకు రమ్మనమని" అన్నాడు.

"దాని దేముంది లెండి. కాని నా అంచనాలో నేను విపరీతంగా దెబ్బతినేశాను. ఇంత సుఖంగా ఉంటుందనుకోలేదు! అఫ్ కోర్స్, నా అంచనా తప్పడమే నా కిష్టం సుమండీ— సరోజ సుఖంకోదేహుడని నేను. అయామ్ హాపీ నా!"

నవ్వాడు రాజేంద్ర, "మీ అంచనాలు తప్పువావు. మీరు రాసినది అక్షరాలా నిజం. ఇక్కడ మీరు నోసినదే అబద్ధం!"

"ఏమిటి?!"

"నిజంగా. శేషగిరి ఆమెను సరిగా చూడడు."

"ఎందువలన? కోరి చేసుకున్నాడుగా!"

"మళ్లీ మొదటే చెప్తున్నారు. వాళ్ల వాళ్లని కాదని చేసుకున్నా డీమెని. అతనికి వాళ్లేదు కట్నం ఇచ్చేవాళ్లు. అది వదులుకున్నాడు. కొంతకాలంపాటు గొప్ప ఆదర్శం అనుకున్నాడు. బాగానే ఉంది, తరువాత సమస్య లెదురవడం మొదలయింది. ఇప్పుడీ పిల్లల భవిష్యత్తేమిటి? మన సమాజం అంతగా మారలేదు. వీళ్ల నెవరు చేసుకుంటారు— అందునా ఆడపిల్లలు!

అతనివైపు వారెవరూ వీళ్ళింటికి రారు. ఆవిడవైపు వారూ రారు. అతనికి వాళ్లనుంచి ఉత్తరం ఏదయినా వచ్చిన రోజున అతను తాగుతాడు— మనస్సు పాడయిపోయి. అవిదేమయినా అంటే దురుసుగా ప్రవర్తిస్తాడు. ఎవరితో చెప్పుకుంటుంది పాపం? ఎవరున్నారు కనుక!"

"మై గాడ్!"

"నిజం మీరు రాశారన్న కసికొద్దీ మిమ్మల్ని రప్పించి తన అంతస్తు చూపించింది మీకు. కాని నిజంగా ఆవిడ సుఖపడటం లేదు!!"

"పూర్ గర్ల్!" అన్నాను.

చీకటిని చీల్చుకుంటూ కారు ముందుకు దూసుకు పోతూనే ఉంది. ●